


In this issue the Vyasa Bharatham is realy good. I think so many stallwarts like Sri Vivekananda, Sri Aurobindo education trusts are running schools with valued education. But how much time it will take to fill the society with ancient educators. More of such kind has to be started to get back the old situation in India.
Thanks for such essays.

*సుబ్బనాచారి*

*తిరుపతి*

Received New Year edition of "KOUMUDI". Cover page design and your poetic version simply superb. It reminded me of my early days spent in our village.
The highlight of the edition is Dr.Valluripall Shivaji Rao's article.His brief sketch itself stirred my mind and agony gripped my heart. It is very essential now a days to instill patriotism, self respect and reverence to our great culture. I heartily congratulate the writer and I appreciate your efforts in publishing the article.Fiction gives pleasure, but non fiction awakens from slumber.
With best regards,

***P.S.Narayana(Sattibabu).***
***Hyderabad***

I just read the article by Dr.Vallurivalli SivajiRao garu in this month's koumudi issue. I must say this is one of the best essays I have read in recent times. So many a times , I feel something is going wrong somewhere in the way our education system is shaping up the people here (including myself who is from it) and I hated our own people when I read about Pre-Independence history where our citizens ignored Gandhi's QUIT INDIA MOVEMENT call and joined British army's recruitment to fight for them in world war , and in the process aimed their guns at our own freedom fighters, I could never understand how could this happen , why was there no feeling for unity and togetherness among people of own race and country , and this essay clarified many of such unsolved mysterious doubts I had. Thank you so much for publishing such an article.
If there are anymore articles or books where I can know about such root-causes with accurate historical facts and documents please guide me.

***Viplove***
***Hyderabad***

డొక్కా ఫణి గారి 'టేకిట్ ఈజీ' డొక్కలు ఎగిరిపడేలా నవ్వించింది.

*బలభద్రపాత్రుని రమణి*

*హైదరాబాదు*

'కౌముది' మూడో జన్మదిన సంచిక సరికొత్తగా మా ముందుకి వచ్చి మమ్మల్ని ఎంతగానో అలరించింది. కొత్త సీరియల్సూ, శీర్షికలూ.. పాఠకుల అభిరుచులని అంచనా వేయడంలో మీకు గల నేర్పుని సూచిస్తున్నాయి.

*పురాణపండ సూర్యప్రకాశ్*

*మచిలీపట్నం*

గొల్లపూడి మారుతీ రావు గారు, కొమ్మూరి సాంబశివరావుగార్ల కొత్త సీరియల్స్ మళ్ళీ ఉత్కంఠతలో కొత్త అధ్యాయాల్ని మొదలుపెట్టాయి. రెండూ మంచి పట్టుతో మొదలయ్యాయి. నెలనెలా నిరీక్షణ మొదలైంది మాకు..!

*సి.హెచ్. రాధాకృష్ణ*
*సికింద్రాబాద్*

గొల్లపూడి గారి 'మళ్ళీ రైలు తప్పిపోయింది' టైటిల్ నుంచే మమ్మల్ని కట్టిపడేసింది. ఆయన రచనా శైలి ఎప్పటిలానే మమ్మల్ని ఎక్కడికో తీసుకెళ్తోంది..

*బులుసు శారదా దేవి*
*రాజమండ్రి*

వెన్నెలకాటు నుంచీ ఇంకా పూర్తిగా తేరుకోక ముందే 'మళ్ళీ రైలు తప్పిపోయింది' అంటూ మొదటి సంచికలోనే మా మనసుల్ని కరుణ రసార్ద్రపూరితం చేశారు మారుతీరావు గారు. ఇంతకీ ఎవరా వలజ? అంతస్తుల మధ్య ఆకాశమంత అగాధాన్నుంచి కూడా పాత్రల మధ్య సంబంధాలని సృష్టించడంలో గొల్లపూడి గారు అత్యంత ప్రావీణ్యులు. ఈ చంద్రుడు, వలజ లకి ఎలాంటి నేపథ్యం ఉందో ..!? మీరు సీరియల్‌ని ఆపుతున్న విధానం కూడ సస్పెన్స్‌ని మరింత ఎక్కువచేస్తోంది.

*పులిగడ్డ శ్రీనాథ్*
*సింగపూర్*

'మళ్ళీ రైలు తప్పిపోయింది' కథకి ఎన్నుకున్న విజయవాడ రైల్వే స్టేషన్ కాన్వాస్ బావుంది. కంప్యూటర్ ముందు కుర్చీని ముందుకి లాక్కుని మరీ ఈ సీరియల్ చదవడం మొదలుపెట్టాను. చివరికి వచ్చాక కూడా మోనిటర్‌ని అలానే చూస్తుండి పోయాను...రచనల ఎంపికలో మీకు మీరే సాటి.

*పెద్దింటి వాసుదేవ రావు*
*హైదరాబాదు*

కొమ్మూరి గారి 888 చదువుతుంటే నా వయసు 30 ఏళ్ళు తగ్గిపోయింది.!! యుగంధర్, రాజు పేర్లు వినగానే మనసు పులకించి పోయింది. ఎప్పుడో చదివిన నవలే ఐనా మళ్ళీ చదువుతుంటే అదే థ్రిల్లింగ్!

*జి.ఈశ్వర రావు*
*నార్త్ డకోటా*

50 సంవత్సరాల క్రిందటే ఇలాంటి స్పై నవల వ్రాసిన కొమ్మూరిగారు ఆంగ్ల భాషలో వ్రాయడం జరిగి ఉంటే అంతర్జాతీయంగా పేరు తెచ్చుకుని ఉండేవారు.

*ఎం.ఎ.క్రీస్తుదాసు ,విశాఖపట్నం*

డిటెక్టివ్ నవలా రచయితల్లో మొదటి వరుసలో నిలిచే కొమ్మూరిగారి 888 ఆయన శైలికి గొప్ప ఉదాహరణ. మీరు ఎంత కష్టపడి ఈ నవలలని సంపాదిస్తున్నారో మాకైతే తెలీదు కానీ అవి మాకందిస్తున్న ఆరోగ్యకరమైన కాలక్షేపం మాత్రం అమూల్యం. థాంక్స్!

*డి.బి.కృష్ణారావు*

*పూనా*

వసుంధర గారి ప్రకృతి పుత్రుడు నవలా పరిచయం చాలా ఇంట్రెస్టుని కలిగించింది. వారు చెప్పినట్లే ఒక్కో సీనూ స్క్రీన్ ప్లే శైలిలో సాగింది. ఐతే ఒక అనుమానం...కథ మొదలైన విధానం చూస్తే భారతి ప్రధాన పాత్రగా కథ ముందుకి సాగుతుందేమో అనుకున్నాం. కానీ కొద్ది పేజీల తర్వాత వనజని ప్రవేశపెట్టి కథకి ఆ పాత్రే ప్రధానమయ్యేలా నడిపించారు... అప్పుడే కంక్లూజన్‌కి రావడం తొందరపాటేమో ..మిగతా సంచికలకోసం ఎదురు చూస్తూంటాం.

*నందుల స్వప్నసుధ*

*ఫుల్లర్టన్, కాలిఫోర్నియా*

ప్రకృతి పుత్రుడు కథాంశం కొత్తగా మొదలైంది. సరికొత్త మలుపులతో సాగుతుందని ఆశిస్తున్నాం.

*వెల్లంకి సుజాత*

*అట్లాంటా*

ఇన్ని కొత్త సీరియల్స్ ప్రచురిస్తున్న పత్రిక, ఇంటర్నెట్ లో కానీ ప్రింట్ లో కానీ, 'కౌముది' ఒక్కటే అనిఖచ్చితంగా చెప్పగలం! కుడోస్ టు ది టీమ్!

*సుంకర శ్రీదేవి*

*యు.కె.*

ద్రష్ట, నేహల సీరియల్స్ రెండూ చారిత్రాత్మక నేపథ్యాలతోనే మొదలయ్యాయి. మరో రెండు మూడు సంచికలు చూస్తే గానీ ఈ కథా వేగం ఎంతో తెలీదు. రచయితలకి అభినందనలు.

*అట్లూరి శ్రీనివాస మూర్తి*

*సన్నీవేల్, కాలిఫోర్నియా*

సింగిల్ డైరీ రచనా శైలి కొత్తగా ఉంది. కొన్ని చోట్ల బుచ్చిబాబు గారి 'చివరకు మిగిలేది' ఛాయలు కనిపించాయి. దశాబ్దాల క్రిందటి పాత్రలూ, స్వభావాలూ, సన్నివేశాలు..కళ్ళముందు నిలిచేలా చేయడంలో రచయిత విజయం సాధించారు.

*రాచకొండ అభినవ్*

*మలేషియా*

'సింగిల్ డైరీ' రచయిత వెల్చేరు చంద్రశేఖర్ గారి పరిచయం ప్రచురించ గలరా? నవలని ఇంత చక్కగా వినూత్న శైలిలో మొదలు పెట్టిన రచయిత గురించి తెలుసుకోవాలని ఆసక్తిగాఉంది.

*పి.మధుసూదనరావు*

*అట్లాంటా*

'కిటికీలో ఆకాశం' ఎక్కడ బిగి సడలకుండా సాగుతోంది. రచయిత నవలని ఎక్కడ ఆపాలో సరిగ్గా అక్కడ ఆపి వచ్చేసంచిక కోసం ఎదురుచూసేలా చేస్తున్నారు.

*పోలవరపు సత్య శ్రీనివాస్*

*హ్యూస్టన్*

'కిటికీలో ఆకాశం' నవలలో చైతన్య ఫ్లాష్ బాక్ ఎపిసోడ్స్, హాస్పిటల్లో రక్తదానం గురించి ప్రచారంచేస్తున్నా కుర్రాడి ఎపిసోడ్.వెరైటీగా ఉన్నాయి. రచయిత వైవిధ్య భరితమైన ఆలోచనా ధోరణికవి నిదర్శనాలు. ఇంతకీ రచయిత గారిని ఎప్పుడు పరిచయం చేస్తున్నారు?

*ఎ.వి.ఎస్. జ్యోతి*

*మినియాపోలీస్*

'నేనూ – నవలలు' సూర్యదేవర రామ్మోహన రావు గారి వివరణలు మరీ పర్సనల్‌గా ఉంటున్నాయి. రచయితగా ఆయన పడిన కష్టం కంటే ఆయనకి ఎంతమంది పరిచయమయ్యారో అన్న విషయాలనే ఎక్కువ హైలైట్ చేస్తున్నారు. మరోసారి పరిశీలించండి.

*జగదీష్ పట్నాయక్*

*శాక్రిమెంటో*

సూర్యదేవర గారి నవలా నేపథ్యాలు అనుకున్నంత ఆసక్తికరంగా ఉండడం లేదు. నవల, కథ మీద కంటే వ్యక్తిగత విషయాల మీద కాన్సంట్రేట్ చేస్తున్నారు..

*వేదా కె. మూర్తి*

*మియామి, ఫ్లోరిడా*

జనవరి సంచికలోని కథలు బ్రహ్మాండంగా వున్నాయని అనలేం కానీ బావున్నాయి. 'వావ్..' అనిపించే కథలు కావాలి.

*తెన్నేటి పద్మప్రియ*

*హరారా*

'రావయ్యా ..చందమామయ్యా' కథలో మంచి పాయింట్‌ని టచ్ చేశారు. బర్నింగ్ సమస్యనే, చందమామని చూడాలనుకోడం లాంటి సున్నితమైన పసితనం కోరికతో పోల్చి పాత్రలకి ఉదాత్తత తెచ్చారు. రచయితకి అభినందనలు.

*సమ్మెట లలిత*

*కువైట్*

'కౌముది' జన్మదిన సంచికలోని 'ఆసరా' రచనా శైలి బావుంది. కథలో కొత్తదనం పెద్దగా లేదు. పిల్లలకీ , పెద్దవాళ్ళకీ మధ్య అంతరాలు, పెద్దవాళ్ళని పిల్లలు నిర్లక్ష్యం చేయడం, వృద్ధాశ్రమాలు..ఇలాంటి కథలు 'కౌముది' లోనే చాలా వచ్చాయి. ఐతే ఈ కథలోనిగొప్పతనమేమంటే చివరంటా చదివించిన విధానం.

*ఐ.వి.రమాదేవి*

*వాషింగ్టన్ డి.సి.*

శివకుమార్ శర్మ గారి 'పార్టీమనిషి కాడా?' వెరైటీగా ఉంది. మనుషుల్లోని, సంస్థల్లోని హిపోక్రసీని చక్కగా చెప్పారు రచయిత..!

*హబీబుల్లా*

*హైదరాబాద్*

జనవరి సంచికలోని 'అనగనగా మంచి కథ' , 'కథాసాగర మథనం' లోని ఈ మాసపు మంచి కథ రెండూ కరుణరసాత్మకంగా సాగాయి. చక్కటి పాయింట్‌ని మనసులు కదిలించేలా చెప్పారు. ఇలాంటి కథల ఎంపికతో మీ మార్కు నిలబెట్టుకున్నారు.

*పి.రమాకాంతరావు*

*చెన్నై*

వారాల ఆనంద్ గారి కొత్త శీర్షిక 'సినీ కౌముది' లో చాలా బావుంది. ఇంతచక్కటి సినిమాలు మన దర్శకులనుంచి వచ్చాయని మరో సారి తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది.

*పర్వతనేని అశోక్‌కుమార్*

*ముంబాయి*

సినీకౌముది ని మీరు విభిన్నంగా నిర్వహిస్తున్న తీరు బావుంది. 'భారతీయ సినిమాల్లో స్త్రీ పాత్రలు' అన్న విజ్ఞానాత్మక వ్యాస పరంపరని దీనిలో చేర్చడమే దీనికి ఒక ఉదాహరణ.. మంచి శీర్షికని ఎంపిక చేసిన మీ బృందాన్ని అభినందిస్తున్నాం.

*డి.వసంతకుమార్*

*కాకినాడ*

వారాల ఆనంద్ గారి వ్యాసాల ద్వారా మంచి మంచి సినిమాల విశేషాలు తెలుసుకోవడం సంతోషంగా వుంది. వచ్చే సంచికలో రాబోయే మరిన్ని మంచి సినిమాల కబుర్లకోసం ఎదురు చూస్తుంటాము.

*చింతకాయల రామకోటేశ్వర రావు*

*కెనడా*

జనవరి సంచికలోని 'మొదటి సినిమా'లో లక్ష్మీకాంత్ గారి స్వీయ కథనం ఇంట్రెస్టింగ్‌గా సాగింది. ఉన్నది ఉన్నట్లు చెప్పిన ఆయన నిజాయితీకి అభినందనలు. ముఖ్యంగా చివరి పేరా చదువుతుంటే మాకే కళ్ళవెంబడి నీళ్ళు తిరిగాయి. మే గాడ్ బ్లెస్ హిమ్!

*పి.రాఘవ*

*రాపిడ్ సిటీ , సౌత్ డకోటా*

కత్తిమీద సాము లాంటి శీర్షికని హాస్యపు దారిలో నడిపి 'ఔరా' అనిపించిన వంగూరి చిట్టెన్ రాజు గారికి అభినందనలు. బాగా వ్రాశారు. అవునుమరి మనసులోని భావాన్ని సూటిగా వ్యక్తపరచలేని పరిస్థితులు. మన ఆలోచనల్ని కూడా ఎవరో కంట్రోల్ చేస్తున్న విచిత్ర సమయం..!!

*బి.మునుస్వామి*

*దుబాయ్*

బలభద్రపాత్రుని రమణి గారు ఎన్నుకుంటున టాపిక్స్ వెరైటీగా ఉంటున్నాయి. చాలా వరకూ మాకెప్పుడూ ఎదురుకాని సందర్భాలే.. అందుకే కొత్తగా ఉండి ఆసక్తిని కలిగిస్తున్నాయి.

*శ్రీనివాసరావు.డి.*

*ఆస్ట్రేలియా*

'భారతీయాంగ్ల కవులు' మంచి ప్రయత్నం. ఎవరూ ఇంతవరకూ ఇలాంటి ప్రయత్నం చేయలదనుకుంటాను. వచ్చే సంచికల్లో రాబోయే కవుల విశేషాల కోసం ఎదురు చూస్తుంటాము.

*కె.రాజగోపాలాచార్యులు*

*తెనాలి*

'సాహితీ సంపద' లాంటి శీర్షికకోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నాం. ఎక్కడ చూసినా సినిమా పజిల్సే కానీ సాహితీ పజిల్స్ తక్కువై పోయాయి. అందులోనూ వివిధ విభాగాల్లో ప్రశ్నలు ఇవ్వడం బావుంది. కాశీ విశ్వనాథం గారికి కృతజ్ఞతలు.

*దేవరపల్లి శ్రీరామమూర్తి*

*డెట్రాయిట్*

ఈనెల కవితా కౌముది నిజంగానే కమ్మటి కవితా వెన్నెలలు పంచింది. ఉదయకళ గారి పేరడీ శ్రీశ్రీ కి సూటి ప్రశ్నలు సంధించింది. సరికొత్త ప్రయోగానికి ఉదాహరణ ఈ కవిత.!

*డా.బి.ఎ.రెడ్డి*
*మాంట్రియల్*

వారణాసి నాగలక్ష్మి గారి కవిత చక్కగా ఉంది. మంచి భావం, అంతకు మించిన కవితాత్మకమైన అలంకరణతో మమ్మల్ని అలరించింది.

*రాజకుమారి మాడభూషి*
*అల్బనీ, న్యూయార్క్*

మా అభిమాన రచయిత(లు)'వసుంధర' గారు కవితలు కూడా వ్రాస్తారని 'కౌముది' ద్వారానే తెలుసుకున్నాం. వారి కవితల్లో వస్తువులు ఆలోచింపచేసేవిలా, సామాజిక స్పృహతో నిండి ఉంటున్నాయి. చదివాక ఆలోచింపచేస్తున్నాయి.

*సి.రాజన్ బాబు*
*న్యూ ఢిల్లీ*

♣